క్లుప్తంగా

యువత స్వయం ఉపాధి సాధించాలి

పామూరు: యువత స్వయం ఉపాధి సాధించాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. బొట్లగూడూరులో గ్రామానికి చెందిన శ్రీవెంకటేశ్వర స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వర్లు సంస్థ ఆధ్వర్యంలో తాగునీటి ఆర్వోప్లాంటు ఏర్పాటు చేశారు. గురువారం వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య ప్రారంభించారు. ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, కోఆప్షన్ నాయబ్ రసూల్, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, కె.రవికిరణ్ శర్మ పాల్గొన్నారు.

నాడు-నేడు అభివృద్ధి పనుల పరిశీలన


పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న వరికూటి

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనబడి నాడు-నేడు కింద సుమారు రూ.50 లక్షలతో నిర్మిస్తున్న 4 అదనపు తరగతి గదులను గురువారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పరిశీలించారు. అనంతరం రేషన్ డీలర్ వెంకటేశ్వర్లు పెద్ద కర్మలో వరికూటి పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ కె.వెంకారెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పీవీ రెడ్డి, పిట్టా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ.280

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి మంగవారం దావగూడూరు, చింతలపాలెం గ్రామాల రైతులు 1074 బేళ్లు తీసుకురాగా 1043 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.269.59 పలికింది. వేలంలో మొత్తం 38 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

ఘనంగా కదిరి జన్మదిన వేడుకలు


కేక్ కోస్తున్న డీన్, సిబ్బంది

సీఎస్‌పురం (పామూరు): కనిగిరి మాజీ ఎమ్మెల్యే, నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గ వైఎస్సా సీపీ పరిశీలకులు కదిరి బాబూరావు జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించారు. శీలంవారిపల్లెలోని కదిరి బాబూరావు వ్యవసాయ, ఉద్యానవన కళాశాలల్లో డీన్‌లు డాక్టర్ నున్నా త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపకులు కేక్‌ను కోసి పంచిపెట్టారు. వి.బైలు పాఠశాలలో జమకాల మాధవరావు ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులకు ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కదిరి వెంకట నర్సయ్య, లక్ష్మమ్మ జిల్లాపరిషత్, కళాశాలలో గ్రామస్తులు, విద్యార్థులు కేక్ కోసి పంచిపెట్టారు.

పామూరులో..

మండల కేంద్రమైన పామూరులో కదిరి బాబూరావు అభిమానులు ఆయన జన్మదినం సందర్భంగా ఎస్‌కే లూనాజబీన్ ఆధ్వర్యంలో పలు వైద్యశాలల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. నాగి సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల పండగ

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని డీజీపేటలో పీర్ల పండగ గురువారం ఘనంగా ప్రారంభమయింది. అనంతరం కాసిం పీర్లను రాత్రి గ్రామంలో మేళతాళాల నడుమ ఘనంగా ఊరేగించారు. హిందూ, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి ధర్మానకు ఘన స్వాగతం


మంత్రి ధర్మానకు స్వాగతం పలుకుతున్న సబ్ కలెక్టర్ శోభిక

ఉలవపాడు: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నెల్లూరు నుంచి ప్రభుత్వ కార్యక్రమాలు ముగించుకుని బద్దిపూడి గ్రామంలో రాత్రి బసకు ఆయన రాఘవరెడ్డి గృహానికి విచ్చేశారు. జాతీయరహదారి లోని రాజుపాలెం నుంచి బద్దిపూడి వరకు ఆయనకు వాహనాల్లో ప్రజలు వచ్చి స్వాగతం పలికారు. కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక రాజుపాలెం జంక్షన్ వద్ద ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. డీఎస్పీ రామచంద్ర, గుడ్లూరు సీఐ సుబ్బారావు, ఉలవపాడు తహశీల్దార్ బ్రహ్మయ్య ఆయనకు బొకేలను అందించారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. రెవెన్యూ కు సంబంధించిన సమస్యలను తెలియచేయవచ్చని చెప్పారు.

ఆల్బెండజోల్‌తో చిన్నారులకు ఆరోగ్యం


సీఎస్‌పురంలో ఆల్‌బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంపీడీవో, సిబ్బంది


కనిగిరి: మాత్రలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్



టంగుటూరులో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ

పొన్నలూరు: రెండేళ్ల పైబడిన పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తే నులి పురుగులు నశించి తద్వారా రక్త హీనత బారిన పడకుండా ఉంటారని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా స్థానిక జెడ్పీ పాఠశాల విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించారు. పొన్నలూరు మండలంలో 5,244 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందజేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్ ఉన్నం కీర్తి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రవికిరణ్, ఎంపీడీఓ కల్పన, హెచ్‌ఎం వెంకట్రావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిపూడి: స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసినట్లు మర్రిపూడి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కొండా సంగీత తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో 19 ఏళ్లలోపు విద్యార్థులు 3,245 మందికి గాను 3,122 మందికి అల్బెండోజోల్ మాత్రలు అందజేశామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సీహెచ్‌ఓ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: స్థానిక జిల్లా పరిషత్ న్నత పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ కంచుకొండ శ్రీధర్‌రెడ్డి ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల గోళ్లను శుభ్రంగా ఉంచడంతోపాటు శుభ్రమైన నీటిని తాగించాలని, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయించరాదన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగేంద్రవదన్, ఇన్‌చార్జి హెచ్‌ఎం బి. ప్రసాదరావు, సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ తిరుపతమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల, పైడిపాడులో కామేపల్లి పీహెచ్‌సీ డాక్టర్ రేష్మి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 71 మందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. సీహెచ్‌ఓ శిరీష, ఏఎన్‌ఎం రమాదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: బొట్లగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిబాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందరికీ మాత్రలు పంపిణీ చేశారు. సీహెచ్‌వో మురళీక్రిష్ణ, పేట తిరుపతిరెడ్డి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో 91 శాతం పంపిణీ చేసినట్లు డాక్టర్ ప్రతాపరెడ్డి తెలిపారు. డాక్టర్ సందీప్, సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు కృషి

కనిగిరి రూరల్: విద్యార్థుల్లో నులి పురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. 11వ వార్డులో గల కాశిరెడ్డి కాలనీ పాఠశాలలో నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ సృజన.. నులి పురుగుల వలన వచ్చే వ్యాధులు, సమస్యలను గురించి వివరించారు డాక్టర్ ప్రియార్షనందా, వైద్య సిబ్బంది బాలుడు, ఏఎన్‌ఎం లక్ష్మి, మంద్రు రమేష్, నవకుమార్ పాల్గొన్నారు.

కస్తూర్బాలో..

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన, మెరుగైన విద్య అందుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్ అన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను గురువారం చైర్మన్ అబ్దుల్ గఫార్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సృజన తనిఖీ చేశారు. ఇన్‌చార్జి ఎస్‌ఓ లీలావతి, వైద్య సిబ్బంది నాగమణి, ఎస్తేరు రాణి, తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. పలు కార్యక్రమాల్లో మాట్లాడుతూ భోజనానికి ముందు , తరువాత చేతులు పరిశుభ్రంగా కడగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి ఎంఈఓలు సంజీవి , శ్రీనివాసరావులు ఉన్నారు.

సీఎస్‌పురం (పామూరు): పిల్లల్లో రక్తహీనతను నివారించేందుకే ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ అన్నారు. గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ సందిరెడ్డి మురళి ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రలు మింగించారు. ఏపీఎం గంటా విద్యాసాగర్, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజం నిర్మించాలి

టంగుటూరు: వైద్యులు ఆరోగ్య సమాజం నిర్మించాలని ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ పేర్కొన్నారు. జాతీయ డీవార్మింగ్ డే సందర్భంగా గురువారం స్థానిక పీహెచ్‌సీలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మండలంలో 19 ఏళ్లలోపు విద్యార్థులు 12021 ఉండగా 11408 మందితో ఆల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు వైద్యుడు ప్రసాద్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ప్రభుదాసు, నిర్మల, ప్రభుత్వ వైద్యులు బాలాజీ అశోక్, సీహెచ్‌ఓ మాతయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లు, గురుకుల పాఠశాలలో గురువారం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

మండలంలో 14,992 మందికిగాను 14,529 మంది విద్యార్థులతో మాత్రలు మింగించినట్లు చెప్పారు. డాక్టర్ వంశీధర్, డాక్టర్ ధీరేంద్ర, డాక్టర్ ఉజ్వల, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్‌అలీ, రాఘవేంద్రరావు, ఆదిలక్ష్మి, శోభ పాల్గొన్నారు.


మర్రిపూడిలో మాత్రలు మింగిస్తున్న డాక్టర్ సంగీత


జరుగుమల్లిలో మాత్రలు మింగిస్తున్న డాక్టర్ శ్రీధర్‌రెడ్డి


పొన్నలూరులో ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

ప్రతి గ్రామంలో మెజార్టీ రావాలి


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీ వచ్చేలాగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో గోసులవీడు, పేరంగుడిపల్లి, నేరేడు పల్లి, వరి మడుగు పంచాయతీల్లో కార్యకర్తలతో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరలా సీఎం చేసేందుకు క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ మండల అధ్యక్షుడు జి. బొర్రారెడ్డి, సంగు సుబ్బారెడ్డి, యర్రం రెడ్డి మోహన్‌రెడ్డి, ఆది నర్సారెడ్డి, పులి రవి, గోవిందరెడ్డి, వీరంరెడ్డి బాబు, సర్పంచ్ నరేంద్ర, జంపని రమణారెడ్డి, తోడేటి నాగయ్య, రాయుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఓటరు సర్వే పరిశీలన

మర్రిపూడి: మర్రిపూడి సచివాలయం పరిధిలోని గంగపాలెం, దుగ్గిరెడ్డిపాలెం, పొట్టిరెడ్డిపాలెం గ్రామాల్లో గురువారం ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియను సెక్రటరీ శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఓటరు జాబితాలో మరణించిన వారి ఓట్లు తొలగిస్తున్నట్లు చెప్పారు. మార్పుచేర్పులు ఉంటే వెంటనే బీఎల్వోలకు తగిన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం నేడు

వెలిగండ్ల: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కంకణంపాడు సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ టి. సుకుమార్ తెలిపారు. ఎమ్మెల్యే బుర్రా మధు సూదన్ యాదవ్ పాల్గొంటారన్నారు.

ఘనంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్


గుంతచెన్నంపల్లి పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఏపీయం, ఏపీవో, విద్యార్థులు


పీసీపల్లి: మట్టితో ప్రతిజ్ఞ చేస్తున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం


వలేటివారిపాలెం: శిలాఫకాల వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

వలేటివారిపాలెం: ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకలు గురువారం నిర్వహించినట్లు ఎంపీడీఓ రషీక్‌అహ్మద్ తెలిపారు.అయ్యవారిపల్లి, అంకభూపాలపురం, పోలినేనిపాలెం, శాఖవరం, శామీరపాలెం, కొండారెడ్డిపాలెంతో పాటు అయ్యవారిపల్లిల సర్పంచ్ డేగ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో జరిగింది.

ఉత్సాహంగా హర్ ఘర్ తిరంగా

సీఎస్‌పురం (పామూరు): వసుధకు వందనం, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఏపీఎం గంటా విద్యాసాగర్, ఏపీవో వాక్యవతి అన్నారు. గుంతచెన్నంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి పలు కార్యక్రమాలు చేపట్టారు. టీపీ దేవానంద్, సీసీలు పాల్గొన్నారు.

పీసీపల్లి: ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి చింతగుంపల్లి, బట్టుపల్లి, వేపగుంపల్లి గ్రామాల్లో నాదేశం-నా భూమి (నేలకు నమస్కారము- వీరులకు వందనం) కార్యక్రమం నిర్వహించారు. ఏపీఓ సుబ్బారావు, టీఏలు కాశిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ మడతల కస్తూరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. చిన ఇర్లపాడు, చీర్లదిన్నె పంచాయతీల్లో వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఈవోఆర్‌డీ అన్నమ్మ, ఏపీఓ షారూన్, కార్యదర్శి రాజేష్, హెచ్‌ఎం, ఈసీ జహీర్ బాషా, నారాయణమ్మ, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

త్యాగధనులకు రుణపడి ఉందాం

జరుగుమల్లి: మాతృభూమి కోసం సర్వస్వం త్యాగం చేసిన త్యాగధనులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని ఏపీడీ వెంకటస్వామి పేర్కొన్నారు. మండలంలోని చింతలపాలెం గ్రామంలో నా భూమి-నా దేశం, నేలతల్లికి వందనం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మిలిటరీలో సేవలందించి పదవీ విరమణ పొందిన పల్లా లింగయ్యను ఏపీడీ ఘనంగా సత్కరించారు. అధికారులు నేల తల్లికి నమస్కరించి, శిలాఫలకం ఆవిష్కరించారు. జాతీయ జండా ఆవిష్కరించిన అనంతరం ప్రతిజ్ఞ చేసి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.జలజాక్షి, ఏపీఓ కొక్కిలిగడ్డ నాగరాజు, గ్రామ సర్పంచి వేల్పుల హరిబాబు, సచివాలయ కార్యదర్శి కిషోర్, ఎంపీటీసీ కసుకుర్తి మల్లీశ్వరి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

కొండపి: ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి అన్నారు. మేరీ మాటి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం నాభూమి నాదేశం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఇలవర గ్రామంలో సర్పంచ్ డి.ప్రసన్న ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ దివి శ్రీనివాసరావు, పలువురు అధికారులు, గ్రామస్తులతో కలిసి వివిధ ప్రభుత్వ భవనాల వద్ద 70 మొక్కలు నాటారు. శిలా ఫలకం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. కొండపిలో సైతం మొక్కలు నాటారు. రిటైర్డ్ జవాన్ ఆరికట్ల హరినారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఓ మహాలక్ష్మీ , కార్యదర్శి బి.అంకయ్య, సచివాలయ కన్వీనర్ గొట్టిపాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం

సింగరాయకొండ: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య పేర్కొన్నారు. మండలంలోని శానంపూడి పంచాయతీ అరుంధతి నగర్ హెచ్‌పీ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, ఉప సర్పంచ్ రాంబాబు, మాదాల నారాయణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


రిటైర్డ్ జవాన్ లింగయ్యను సత్కరిస్తున్న ఏపీడీ వెంకటస్వామి


కొండపిలో రిటైర్డ్ జవాన్ హరినారాయణను సన్మానిస్తున్న ఎంపీడీఓ, నాయకులు


సింగరాయకొండలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ బ్రహ్మయ్య

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్


వీరారెడ్డిపల్లిలో బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

వెలిగండ్ల: కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని మొగళ్లూరు సచివాలయం పరిధిలోని వీరారెడ్డిపల్లి, పెరుగుపల్లి ఎస్సీకాలనీ, మొగళ్లూరుపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ఆరా తీశారు. ప్రజల సమస్యలడిగి తెలుసుకున్నారు.

టీడీపీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు

టీడీపీ పాలనలో టీడీపీకి చెందిన కార్యకర్తలు, నాయకులకే అన్ని సంక్షేమ పథకాలు లభించాయన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రాన్ని కొల్లగొట్టారన్నారు. చంద్రబాబు, లోకేష్ ప్రజలకు చేరువయ్యేందుకు కల్లబొల్లి మాటలు చెప్తున్నారన్నారు. ఎంపీడీఓ టి. సుకుమార్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ టి. దేవసహాయం, మొగళ్లూరు, వెలిగండ్ల సర్పంచులు మోపూరి లక్ష్మీ, టి. సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు పి. స్వప్న, వైఎస్సార్ సీపీ మండల నాయకులు వై.నాగూర్‌యాదవ్, యెలికె నారాయణ, కె. వెంకట్రామయ్య, టి నాని, గుంటయ్య, బాలయ్య, మేడం ఆదిరెడ్డి, మోపూరి కోటేశ్వరరావు, ఆవుల నారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి , దశరథ, చిలకల నారాయణరెడ్డి, మారం వెంకటేశ్వర రెడ్డి, గంజి రవీంద్ర పాల్గొన్నారు.

శ్మశాన వాటికల అభివృద్ధికి సహకారం


భూమి పూజలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: శ్మశాన వాటికల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక గార్లపేట రోడ్డులోని హిందూ శ్మశాన వాటికలో మున్సిపల్ నిధులతో నిర్మించనున్న భవనాలకు గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ స్వర్గధామం అభివృద్ధికి కమిటీ చేస్తున్న కృషిని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ కామిశెట్టి దీప, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, సిరుప వెంకట గోవర్ధన్ రెడ్డి, తాళ్లూరి వెంకటేశ్వర్లు, ముత్యాల శ్రీను, వాగిచర్ల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, ఇంజినీర్ నాగరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

కనిగిరి రూరల్: ఏరువారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సర్పంచ్ దమ్ము వెంకటయ్య చేతుల మీదుగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త ఏ. శ్రీదేవి, ఎంఎల్‌హెచ్‌పీ టి. రూత్ మేరి, ఏఎన్‌ఎం శ్రావణి తదితరులు పాల్గొన్నారు. అజీస్ పురం నీటి సరఫరా జరిగే పైప్‌లైన్‌ను సర్పంచ్ దమ్ము వెంకటయ్య మరమ్మతులు చేయించారు.

పోటాపోటీగా నామినేషన్లు


నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్ సీపీ మద్దతుదారు కొక్కిలిగడ్డ స్వాములమ్మ

సింగరాయకొండ: మండలంలో ఒక సర్పంచ్, రెండు వార్డు మెంబర్ పదవులకు చివరిరోజు గురువారం పోటాపోటీగా నామినేషన్లు దాఖలయ్యాయి. పాకల సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ మద్దతుతో మాజీ సర్పంచ్ కొక్కిలిగడ్డ రోశయ్య భార్య స్వాములమ్మ నామినేషన్ దాఖలు చేశారు. మూలగుంటపాడు 10వ వార్డుకు 5 నామినేషన్లు, సింగరాయకొండ 16వ వార్డుకు 5 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

13 నామినేషన్లు దాఖలు

పీసీపల్లి: పెదఅలవలపాడులో 1వ వార్డుకు కేవలం చెరుకూరి వెంకట అనూష ఒక్కరే నామినేషనే దాఖలు కావడంతో ఆమెను ఏకగ్రీవంగా నియామక పత్రం అందజేశారు. అలాగే పెదయిర్లపాడు 4వ వార్డునుకు 4 నామినేషన్లు, గుంటుపల్లి 3 వ వార్డుకు 8 నామినేషన్లు మొత్తం 13 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి, ఎంపీడీఓ ఆర్. శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

వార్డు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తి

టంగుటూరు: మండలంలోని మూడు వార్డులకు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తయినట్లు ఎంపీడీఓ రత్నజ్యోతి తెలిపారు. పొందూరులో 6, కందులూరులో 2, వాసేపల్లిపాడులో 1 నామినేషను దాఖలయ్యాయని గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు

రెండు వార్డులకు ఒక్కొక్కరే..

జరుగుమల్లి: మండలంలోని పైడిపాడు గ్రామంలో 8వ వార్డుకు ఒకటి, రామచంద్రాపురంలో 4వ వార్డుకు ఒక నామినేషన్ దాఖలయ్యాయని ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసినట్లు పేర్కొన్నారు.

వంగపాడు ఆరో వార్డుకు ఒకే నామినేషన్

కనిగిరి రూరల్: మండంలోని వంగపాడు పంచాయతీ ఆరో వార్డు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. గురువారం నామినేషన్ల ఘట్టం ముగిసిన నాటికి పాతకుంట మనోజ్ఞ నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి యు. నారాయణరెడ్డి తెలిపారు.

తూర్పు కట్టకిందపల్లె వార్డుకు నామినేషన్

పామూరు: మండలంలోని తూర్పు కట్టకిందపల్లె గ్రామ పంచాయతీ 3వ వార్డు ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్లలో చివరిరోజు గురువారం ఒక్క నామినేషన్ వచ్చినట్లు ఎన్నికల అధికారి కంచం రాధ తెలిపారు. పూల రమణమ్మ తన నామినేషన్‌ను స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల అధికారికి అందజేశారు. మోపాడు పంచాయతీకి సంబంధించి 6వ వార్డుకు గడువు ముగిసే సమయానికి ఒక్క నామినేషన్‌కూడా రాలేదని ఎన్నికల అధికారి పాల్‌రాజు తెలిపారు. శ్రీనివాసులు, నీరుకట్టు హరిబాబు ఉన్నారు.

గురుకులంలో ఆయుష్ మెగా వైద్య శిబిరం

● 640 మంది విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేసి మందులిస్తున్న డాక్టర్లు

సింగరాయకొండ: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గురు వారం ఆయుష్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. కందుకూరు ప్రభుత్వ హోమియో వైద్యాధికారి డాక్టర్ రత్నావళి మాట్లాడుతూ.. అల్లోపతి మందులతో సమానంగా హోమియో, ఆయుర్వేద మందులు పనిచేస్తాయని, కావున విద్యార్థులు దగ్గు, జ్వరం వంటి సామాన్య వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులైన సుగర్, థైరాయిడ్, బీపీ వంటి వాటికి కూడా వాడుకోవచ్చని వివరించారు. పాఠశాలలోని 640 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి ఆయుర్వేద, హోమియో మందులు పంపిణీ చేశారు. కందుకూరు ఆయుర్వేద వైద్యాధికారి లక్ష్మి, జలదంకి ఆయుర్వేద వైద్యాధికారి విజయకుమారి, స్థానిక ఆయుర్వేద వైద్యాధికారి పద్మజ, ప్రిన్సిపాల్ రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

సృజనాత్మక శక్తి వెలికితీయాలి


మాట్లాడుతున్న డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వరరావు

కనిగిరి రూరల్: విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీయాలని డిప్యూటీ డీఈఓ చంద్ర మౌళి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సైన్స్ ఉపాధ్యాయులతో సమావేశం జరిగింది. డిప్యూటీ డీఈఓ మాట్లాడుతూ ఈనెల 25లోపు సైన్స్ ఉపాధ్యాయులంతా ఇన్‌స్పైర్ నామినేషన్లను అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఎంఈఓల సంఘం జిల్లా కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రమేష్, ఇన్‌చార్జి హెచ్‌ఎం పద్మజ, సైన్స్ టీచర్ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.